గురజాడ వీధి


# అనాఘ్రాణి అమ్మాయి

కొమ్మనాపల్లి గణపతిరావు

ఆంధ్రజ్యోతి కోసం

ప్రత్యేకంగా రాసిన కథ







"ఎం తకాలమైంది నిన్ను చూసి" ఇంటిలోకి వస్తూనే గౌరి అన్న మొదటి వాక్యమది. "బాగున్నావా" వెంటనే పరామర్శించింది పూర్వంలానే.

ఆరేళ్ళ తర్వాత అక్కాబావల్ని చూడాలని అనకాపల్లి వచ్చాను. మద్రాసునుంచి వచ్చి పదినిమిషాలు కాకముందే గౌరి రావడం ఆనందంగా వుంది. నేను రాబోతున్నానని అక్క ముందు చెప్పి వుండొచ్చు..



"నువ్వు రాసిన సినిమాలు చూశాను ఒకటి రెండు" అంది స్తంభానికి జారగిలబడిన గౌరి

"అన్నీ చూసేదక్క".

"కానీ చూసిన ఒకటి రెండు దరిద్రంగా వుండేసరికి ఇంకెందుకులే చూడ్డం అని వదిలేశావా"

నా జవాబు పూర్తికాకముందే ఫక్కున నవ్వింది గౌరి.

# కొండముది శ్రీరామచంద్రమూర్తి కథ:

అదే నవ్వు... పన్నెండేళ్ళ వయసులోనే పదహారేళ్ళ అమ్మాయిలా కనిపించే అప్పటి గౌరి నవ్వుల కిలకిలలు చిలక పలుకులకు జిలుగులద్దినట్టు ముచ్చటగా వుండేవి. శారదా నది సైకతాలపై పాదాలను పెట్టి పిచ్చుక గూళ్ళు కట్టుకుంటూ గౌరి చెప్పిన కబుర్లు సురగంగ నురగల్ని తురుముకున్న స్వప్నాల్లా స్వాగతం చెబుతూ మోహం సందిట్లోకి లాక్కున్నట్టుగా వుండేవి..

ఆరేళ్ళయినా గౌరి చూపుల్లో, మాటల్లో అప్పటి లాలిత్యమే తప్ప పెళ్ళయిన ఆడపిల్లగా పరాయిదాన్నన్న ధోరణి కనిపించడం లేదు.

కొందరంతే..

కృష్ణపక్షంలో కూడా చెరకుగెడ మొవ్వులోకి జారే వెన్నెల బిందువులాగో కొత్తదనం చెరగని కవిత్వంలానో.. వయసు వెచ్చదనం బ్రతుకుని చుట్టుముడుతున్న పచ్చివాసన చెరగని పచ్చని ఆకురెమ్మలానో, ఆరు ఋతువులకు అతీతంగా మౌన మనోధ్వనుల్ని తరంగాల అరనవ్వులతో తెలియజెబుతూ తమ ఉనికిని చాటుకుంటుంటారు.

గౌరిలో వున్న ప్రత్యేకతే అది.


తల్లి పోయి సవతి తల్లి దగ్గర చాలా ఇబ్బందులకు గురైనా చెప్పేది కాదు... బ్రతుకు కలవరాల్ని రాత్రి కలత నిద్రలో సమాధి చేసుకుని సంతృప్తి ఎరగని వివర్ణ చిత్రంలా వుంటూ కూడా అందరినీ నవ్వించేది.. చూపుల భూపాలంతో బోయీలు మోయని పల్లకిలో యువరాణిలా వచ్చేది...

చిన్నప్పుడు కలసి కబుర్లు చెప్పుకోవడాలూ, చిటికెన వేలు పట్టుకుని వూహల పాలవుంతల పడవల్లో అర్థంకానీ ఏ సుదూర తీరాలనో చేరుకోవడాలూ, సంక్రాంతి పండక్కి వెళ్ళిన వెంకుపాలెం తీరాలూ, శారదా నదిలోకి దిగి స్నానం చేయడాలూ, బొజ్జన్న కొండ మెట్లమీద కూర్చుని కన్న కలలూ, మామిడితోపులోకి గొబ్బిపూల కోసం వెళ్ళినపుడు గుచ్చుకునే బొమ్మజెముడు ముళ్ళూ, నా పాదాన్ని ఒడిలో పెట్టుకుని గౌరి ముళ్ళు తీయడాలూ.. ఒకటేమిటి ఎన్నెన్నో గుర్తుకొస్తుంటే..

పిలిచాను తేరుకుని "అఆ..."

ఉలికిపడింది గౌరి "నువ్వింకా ఆ పిలుపు మరచిపోలేదన్నమాట.." నవ్వేసింది జలతరంగిణిలా.

ఆరోజుల్లో సుగర్ ఫ్యాక్టరీ వున్న తుంపాల నుంచి అనకాపల్లికి షిఫ్ట్ అయిన నాకు గౌరి పరిచయమైన కొత్తల్లో 'అనకాపల్లి ఆడపిల్ల'గా ఎడ్రస్ చేసేవాణ్ణి ఆ రెండు పదాల మొదటి అక్షరాల్తో.




"బెల్లం టీ చేయనా"

కదిలిన స్మృతుల తేనెతుట్టెలోనుంచి రాలిపడిన మరో ముత్యాల సరం ఆ పదం..

అమ్మానాన్నలు లేని నేను చిన్నతనంలో బాధపడితే గౌరి నన్ను బుజ్జగించేది బెల్లం టీ ఇచ్చే...

ఉదయపు నీరెండలాంటి నా బాల్యంలో దిగంతానికీ దూరానికీ భేదం తెలీని నాకు నా మనసు వాకిటిముందు నాకోసం విరిసిన నందివర్ధనమై ఎప్పుడైనా లేని అమ్మానాన్నల్ని గుర్తుచేసుకుని కంటతడి పెట్టుకుంటే ఆరిందలా ఓదార్చేది. నా వేదన నాది కాదు తనది కూడా అన్నంత ఆర్తితో బుల్లిపెదాల నెలవంకల్ని నా బుగ్గలపై అద్ది కళ్ళు తుడిచేది. బెల్లం టీ తెచ్చి ఇచ్చేది..

"ఏమిటి జవాబు చెప్పవూ" అడిగింది గౌరి.

అక్క ఇంకా వంటగదిలో వుంది కాఫీ చేస్తూ.

చనువుగా ఏదో అవాలనిపించింది కాని ధైర్యం చాల్లేదు. సినిమా రచయితగా మద్రాసులో సెటిల్ కావాలని చేసిన ప్రయత్నంలో ఆరేళ్ళపాటు అందరికీ దూరంగా వున్నాను. ఈ గేప్ గౌరిలో శారీరకంగా చాలా మార్పు తీసుకురావడం మాత్రమే కాక ఆమె ఇప్పుడు పెళ్ళయిన ఆడపిల్లని నాకు గుర్తుకురావడం నాలోని ఉత్సాహంపై నీళ్ళు చల్లింది.

"బెల్లం టీ అంటే చాలా ఇష్టపడేవాడివిగా" గుర్తుచేసింది గౌరి.

"ఏమీ తెలియని వయసది" కేజువల్‌గా అన్నాను. "పైగా మన అనకాపల్లి బెల్లానికి ఫేమస్.. అప్పుడు నాకు ఇచ్చేది అఆ అన్న ఫీలింగ్.."

"ఇప్పుడూ అఆ నేగా" గౌరి మొహంలో ఓ నీలినీడ మెరిసి మాయం కావడాన్ని చూశాను.

నేను ఆ ప్రసక్తిని అక్కడే త్రుంచేసినా బాగుండేది "బెల్లం ఎప్పటికీ పంచదార కాలేదు గౌరీ.. పంచదారకది ప్రత్యామ్నాయమే..."

గౌరి మౌనంగా తలవంచుకు చూస్తోంది.

తప్పు మాటాడానా...

చెయ్యెత్తి చందమామని అందుకోగలమని ఎగిరిపడే బాల్యానికి .రెప్పల చూరులో దాక్కున్న స్వప్నాల అవశేషాల యవ్వనానికీ తేడా వుంది.

గుండెలోతుల్లో దాచుకున్న జ్ఞాపకాల అక్షరాలను ఓ వరుసలో పేర్చితే అది కవిత్వమై మనసు స్వేదంతో తడిసిపోతుందని అనిపించింది గౌరిని చూస్తుంటే. గతం స్వగతంలా మారి గౌరి పొగమంచులోని ప్రకృతిలా అనిపిస్తుంటే వివాహిత అన్న వాస్తవాన్ని అంచెలంచెలుగా మరచిపోయి నైతిక విలువల కంచెను దాటి కోర్కెల కుంచెతో ఆమె ఒంటి కేన్వాసుపై...

"వెళ్తాను" గౌరి గొంతు వినిపించగానే ఆలోచనలనుంచి తేరుకున్నాను.

గౌరి నా కళ్ళల్లోకి సూటిగా చూడలేదు.

నా ప్రవర్తనలో ఏం కనిపించిందో వున్నట్టుండి బయలుదేరుతూ "ఓసారి ఇంటికి రా" అంది.

క్షణం పాటు అది నా ఆలోచనలకి ఆహ్వానంగా అనిపిస్తే అది నా తప్పు కాదు.

ఆ రాత్రి గౌరి ఆలోచనలతోనే గడిచిపోయింది. రంపంలా కోస్తున్న మనసు అంపశయ్య కాలం రెక్కలు విరిచి గౌరికీ నాకూ మధ్య దూరాన్ని తగ్గించి గౌరిని వున్నపళాన నా ముందుకు రప్పించుకోగలిగితే బాగుణ్ణు అంటూ ఆరాటపడింది.

మరుసటి రోజు వైజాగ్ పిన్నిగారింటికి వెళ్ళాలి ఉదయమే..

అయితే అంతకన్నా ముందు పక్కవీధిలోనే వున్న గౌరి ఇంటికి బయలుదేరబోతుంటే "గౌరి ఇంటికా" అంది అక్క నా మనసు చదివినట్టుగా.

నగరంలో నారి త్వరలో...

ఉలికిపడ్డాను "అవును.. ఓసారి రమ్మందిగా"

"వద్దు.."

అప్రతిభుణ్ణయ్యాను "ఎందుకు"

"వివరాలు అడక్కు.. నా మాట విని గౌరి ఇంటికి వెళ్ళకు" ఓ ఆదేశంలా అంది అక్కయ్య.

అలా నన్ను నియంత్రించడంలో అక్క ఉద్దేశం నాకు అర్థంకాలేదు.

చాలా అడగాలనిపించింది.

కాని అక్క సంగతి తెలుసు. తను బలమైన కారణముంటే తప్ప వారించదు.. ఒకసారి వద్దూ అందంటే తనకు తోచినపుడు తప్ప కారణం చెప్పదు.

ఆరోజు వైజాగ్ వెళ్ళి రెండు రోజులున్నాక తిరిగి అనకాపల్లి వచ్చాను.

మరుసటిరోజు నేను మద్రాసు వెళ్ళిపోవాలి. మరో రోజు పొడిగించుకునే అవకాశం లేదు.. మనసుని నిగ్రహించుకోలేకపోయాను.

అంతే.. సరాసరి గౌరి ఇంటికి వెళ్ళాను.

మధ్యతరగతి కన్నా పైస్థాయి ఇల్లు.. అందంగా అలంకరించబడి వుంది.

నన్ను చూడగానే గౌరి మొహంలో నేనూహించినంత ప్రసన్నత కనిపించలేదు.

బహుశా ఆరోజు నేను హర్ట్ చేశానేమో అనిపించింది... "ఏమిటలా వున్నావ్" అడిగాను చాలా సమీపంగా నడిచి..

గౌరి కళ్ళల్లో సన్నని ఆందోళన.

ఇంట్లో ఎవరూ లేరని బోధపడింది నాకు. సాయంకాలం అయిదూ ఆరుగంటల మధ్య అసుర సంధ్యాసమయం.

గౌరి మౌనంలో బడలికగా నడుస్తున్న కాలం నా మనసు అడుగున వున్న సుతారవు తీగల్ని మీటి స్వర్గానికి మెట్లెటో చెబుతుంటే...

నా మనసు రసహీనమైన శూన్యంలాంటి క్షణాలపై గెలుపు సాధించాలని తొందరచేస్తుంటే అలవోకగా గౌరి నడుంపై చేయి వేశాను..

క్షణం ఉలికిపాటుగా చూసింది.. వెనువెంటనే ఒలికిన అత్తరులా, ఎర్రగా మారిన ఏకాంత సరస్సులా అనిపించింది.

ఆదిగో.. అప్పుడు వినిపించాయి లోపల గదిలోనుంచి నవ్వులు.

దిగ్భ్రాంతిగా చూశాను..

కేవలం నవ్వులే కాదు ఓ మగా ఆడా కేరింతలు..

వాళ్ళెవరన్నదీ నేను అడగలేదు..

అసలు గౌరి కళ్ళలోకి చూసే ధైర్యం కూడా లేనట్టు బయటికి నడిచి ఇంటికి వచ్చాను మరెవరి దృష్టిలోనో పడనందుకు ఆనందంగా.

నా ప్రవర్తనల తప్పొప్పల గురించి కాక గౌరిలో కనిపించని స్పందన గురించి ఆలోచిస్తుంటే ఆ రాత్రి అక్క అడిగింది "గౌరి ఇంటికి వెళ్ళావన్నమాట"

ఎక్కడో ఓ విస్ఫోటం..

"గౌరే చెప్పింది"

మరో గుండె తీగ తెగింది.

"నిన్ను గౌరి ఇంటికి వెళ్ళవద్దన్నది అందుకేరా"

"ఎందుకు" అని నేను అడగకుండానే అక్కయ్య చెప్పింది "గౌరిని కట్టుకున్నది వాళ్ళ మేనమామ సుందరమే అయినా వాడు వట్టి తాగుబోతు, తిరుగుబోతు.. అందుకే అమ్మాయిల్ని ఇంటికే తెచ్చుకుని గౌరి ముందే గదిలో గడువుతుంటాడట"

గౌరి నా గురించి ఏదో చెప్పిందని ఆందోళన పడ్డాను కాని అక్క గౌరి దాంపత్య జీవితం గురించి తెలియజేసింది.

"గౌరంటే నీకెంత ఇష్టమో నాకు తెలుసురా.. అందుకే ఆ పిల్ల వ్యక్తిగత జీవితం నీ నోటీస్‌కి రాగూడదని నిన్ను వెళ్ళొద్దన్నాను"

ఒకే ఒక నాణెంతో
అతను ప్రపంచంలో
కోటాను కోటీశ్వరు-
డవడానికి
ప్రయత్నిస్తున్నాడు.

ఎవరా వ్యక్తి!

ప్రస్తుతం ఎక్కడున్నాడు?
అతని గురించి
ఆసక్తికరమైన
స్పెషల్ స్టోరీ! వచ్చేవారం!

తెలుగు పాటల
పారణి వీణియలు మీటి, మీటి
పలుకు తోటల
బృందావన వేణువులు
ఊది, ఊది
సినీ సాహితీ లలనకు
ప్రబంధ సారస్వత
పట్టుచీరలు కట్టిన
కవితాంబర చందురుడు
రామ్మూర్తి అనే



వేటూరి సుందరునితో వండర్‌ఫుల్ ఇంటర్వ్యూ
అతి త్వరలో

అంటే...

ఇందాక నవ్వులు, ఆడమగా గొంతుల కేరింతలు అవేనా...

ముడుచుకున్న నా కాగితపు గుండెలు చిరిగిపోతుంటే ఆలోచించాను అలా బ్రతుకుతున్న గౌరిని నేను కోరుకుంటే తప్పేమిటని..

కోరుకోవడమూ అంటే..

కట్టుకోవడమా లేక అనుభవించడమా...

ఆ రాత్రంతా ఆలోచించినా నాకు ఖచ్చితంగా బోధపడలేదు. కాని గౌరి అందం మాత్రం అదే పనిగా నన్ను కలవరపెడుతూనే వుంది..

* * *

సాయంకాలం నాలుగున్నర గంటల టైంలో...

అనకాపల్లి స్టేషన్‌నుంచి ట్రైన్ కదిలింది.

ప్లాఫాం మీద గౌరితో పాటు అక్కయ్య వున్నా నా దృష్టి గౌరిమీదే వుంది.

నిజమే..

గౌరిది దృష్టి మరల్చలేనంత అందం..

వెలితిగా, బడలికగా వుంది గౌరిని వదిలి వెళ్తుంటే.

అప్పుడు గుర్తుకొచ్చింది గౌరి నాకు ఉత్తరం ఇచ్చిన విషయం.

వేగంగా కవరు చించాను.

"శంకూ...

చాలా కాలం తర్వాత నిన్ను చూశానూ అన్న ఆనందాన్ని ఇరవైనాలుగ్గంటల్లోనే చెరిపేశావ్.."

నా చేతులు వణికాయి మొదటి వాక్యం చదవగానే.

"ఎంత కాలం నీకోసం ఎదురుచూశానో నీకు తెలీదు. శారదానది ఒడ్డున మనం ఆడుకున్న ఇసుకతిన్నెల మీద నిలబడి సంజెపొద్దుల స్మృతుల్ని మోసుకుంటూ ఎన్ని కోట్ల లిప్తల కాలంతో నీ ఆలోచనల్ని కొలిచావో నీకు అర్థంకాదు...

ఏ రోజైనా వచ్చి గౌరీ నువ్వు నాక్కావాలీ అంటావనుకున్నాను.. మేనమామకి కట్టబెడతానని నా సవతి తల్లి నిర్ణయించి నాకు చెప్పిన తర్వాత నా వేదనని నీకు తెలియజెప్పమని గాలిని అడిగాను.. ఆకాశంలో మేఘాలకు చేతులెత్తి మొక్కాను.. చిన్నతనంలో నీముందు తుళ్ళితుళ్ళి పరిగెత్తిన నేను నీ దృష్టిలో పాలరాతి బొమ్మననుకుంటూ స్మృతుల సుమబృందాల సుగంధాల మధ్య నీకోసం ఎంత ఎదురుచూసినా నుదుటిరాతను తప్పించుకోలేక మామయ్యకి భార్యనైపోయాను..

నా జీవితం ఇలా ఎందుకైనా గానీ నేను బాధపడను. ఇలాగే బ్రతికేస్తాను. నువ్వన్నావే బెల్లం అన్నది పంచదారకి ప్రత్యామ్నాయమని. అలాగే భార్యనే పదానికి నేను ప్రత్యామ్నాయంగా ఇలాగే వుంటాను.

కానీ నాకు అర్థం కానిదొక్కటే..

నా గురించి ఇంత తెలిసిన నువ్వు నాలాంటి పాత్రల్ని ఎన్నింటినో సృష్టించగలిగే నువ్వు.. నాటి గలగల గాంధర్వాలని మరచిపోవనుకున్న నువ్వు స్వరలయలు రంగరించుకున్న నెమలిలా నీముందు నిలబడితే సింగివి అనుకున్న. నువ్వు నేలమీద కెందుకు దిగిపోయావ్.. అందరు మగాళ్ళలా నువ్వూ ఒకడివై నా శరీరాన్ని మాత్రమే ఎందుకు కోరుకున్నావ్..

ఏడు స్వరాలని పదిలపరచుకున్న అందమైన బాల్యాన్ని జీవితపు కొసకొమ్మలదాకా దాచుకోవాల్సిన తేటతెలుగుల తేటగీతుల్ని పాటవెలదుల్నీ మరచి దగ్గరయిన స్నేహితుడిలా కాక దగ్గరకు తీసుకునే మగవాడిగానే ఎందుకు కుంచించుకుపోయావ్...

శంకూ...

నీ కిష్టమైన బెల్లం టీ ఇస్తానంటే ఇప్పుడు బెల్లానికి పంచదార ప్రత్యామ్నాయం కాబట్టి తాగలేనన్నావ్. అలాగే అనకాపల్లి అమ్మాయిని నీ భార్యకి ప్రత్యామ్నాయంగా భావించావా...

లేదు శంకూ...

ప్రపంచంలో ప్రత్యామ్నాయాలు లేనివి రెండే.

ఒకటి అమ్మ.. రెండోది స్నేహం-

నువ్వూ అంత మంచి స్నేహితుడిగానే మిగిలిపోవాలని కోరుకుంటూ

"అఆ"

వెలివేయబడ్డ మనిషిలా అథోలోకంలోకి విసిరేయబడ్డ ఉన్మాదుడిలా తల పైకెత్తలేకపోయాను. అప్పుడు నా రెప్పనుంచి జారింది ఓ నీటిబొట్టు గౌరికి అంకితంలా...

◆